

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 14-05-2026 | సంపుటి - 27 | సంచిక -352 | రూ : 4 | పేజీలు: 8

కదులుతున్న నీట్ లీక్ డొంక

- పాస్‌వర్డ్ ఆధారిత పీడీఎఫ్ రూపంలో నీట్ యూజీ 'గెస్ పేపర్'
- 'ప్రైవేటు మాఫియా' పేరుతో సోషల్ మీడియా గ్రూపులో షేర్
- దేశవ్యాప్తంగా సీబీఐ సోదాలు
- ఐదుగురి అరెస్టు.. అదుపులో 24 మంది

2లో

చైనాలో ట్రంప్

- తొమ్మిదేండ్ల తర్వాత బీజింగ్ పర్యటన
- విమానాశ్రయంలో స్వాగతం పలికిన అధికారులు
- చైనా పతాకాల రెపరెపల మధ్య ఎర్రతివాచీపై యూఎస్ అధ్యక్షుడి అడుగులు
- వాణిజ్య, ఆర్థిక అంశాలపై జిన్‌పింగ్‌తో చర్చించనున్న డోనాల్డ్

2లో

ఉబర్ ఎక్సలెన్స్ సెంటర్ విస్తరణ

- ఫ్యూచర్ సిటీలో కార్పొరేట్ ఆఫీస్
- సీఎంతో ఉబెర్ సీఈఓ దారా ఖోస్రోషాహి భేటీ
- పార్కింగ్ సమస్యపై దృష్టిపెట్టండి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన

హైదరాబాద్ : ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉబర్ సంస్థకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉబెర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్

తరువాయి 2లో

బండి సంజయ్ కుమారుడి పైలుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలి

- విదేశాలకు పారిపోకుండా చర్యలు చేపట్టాలి
- బాధితురాలికి న్యాయం చేయాలి
- ఆంధ్రాకు డబ్బులిచ్చి... తెలంగాణకు పాడుపు సూత్రాలు చెప్పిన పీఎం : కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేసి విదేశాలకు పారిపోకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమెమాట్లాడారు. బండి భగీరథ్ పై గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పటికీ బండి సంజయ్ ప్రధానితో వేదిక పంచుకోవటం శోచనీయమని అన్నారు. బడాబాబుల పిల్లలు ఏం చేసిన సరే పోలీసులు చర్యలు తీసుకోరన్న అభిప్రాయం ప్రధాని సభతో ప్రజల్లోకి వెళ్లిందన్నారు. నిందితులను దేశం దాటించే అలవాటు బీజేపీకి ఉందని గుర్తు చేశారు. ప్రజ్వల్ రేవణ్ణ కేసులో అది నిరూపితమైందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫొటోలు బయటకు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫోటోలు బయటకు

తరువాయి 2లో

రేపటి నుంచి సీపీగెట్ దరఖాస్తుల స్వీకరణ

- జులై మొదటి వారంలో ఆన్‌లైన్ పరీక్షలు
- ఈసారి దోస్త్ ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ సీట్ల భర్తీ

హైదరాబాద్: ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 15 నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 సంప్రదాయ విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు బుధవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందన్నారు.

తరువాయి 2లో

విజయ్ @ 144

- తమిళనాట బలపరీక్షలో నెగ్గిన టీవీకే ప్రభుత్వం
- అన్నాడీఎంకే నుంచే 25 మంది అనుకూల ఓటు
- వ్యతిరేకించినవారు 22 మందే.. డీఎంకే వాకౌట్

2లో



గుజరాత్‌కు వంద శాతం తెలంగాణకు 45 శాతమే

- గ్రాంట్ల విడుదలలో కేంద్రం వివక్ష
- కేంద్ర మంత్రులను సీఎం కలిసినా కలగని నిధుల మోక్షం
- బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట
- విపక్ష ప్రభుత్వాలున్న వాటిపై చిన్నచూపు
- రాష్ట్రానికి రావాల్సిన నిధులు రూ.22,782 కోట్లు
- గత ఆర్థిక సంవత్సరంలో వచ్చింది రూ.10,422 కోట్లు
- రూ.12,359 కోట్లు మోడీ సర్కారు కోత
- సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్రం
- కాగ్ నివేదికలో గణాంకాలు వెల్లడి

2లో

'బైసర్'తో ఏటా లక్ష మందికి ఉద్యోగాలు

- వచ్చే ఏడాది ఇదే రోజు ఫేజ్1 పనుల ప్రారంభోత్సవానికి వస్తా
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- అమరావతిలో బొల్లినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్, రీసెర్చ్‌కు శంకుస్థాపన

2లో

ఉబర్ ఎక్సలెన్స్ సెంటర్ విస్తరణ

ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉబర్ సంస్థకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉబెర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) దారా ఖోస్రోషాహి నేత□త్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలంగాణలో ఉబెర్ సంస్థ వ్యాపార కార్యకలాపాలను దారా ఖోస్రోషాహి వివరించారు. హైదరాబాద్‌లో ఉబెర్ ఎక్సెలెన్స్ సెంటర్ ను విస్తరిస్తున్నట్టు ఆయన తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేననీ, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్టు ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు. భవిష్యత్తులో మరింత విస్తరణకు ఆసక్తిగా ఉన్నామని దారా ఖోస్రోషాహి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారం ఉండాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాలని ఉబెర్ ప్రతినిధులకు సీఎం సూచించారు. మెట్రో స్టేషన్ల దగ్గర తగిన పార్కింగ్ సౌకర్యం లేదని తెలిపారు. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈవీ చార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం సూచించారు. ముఖ్యమంత్రి సూచనపై తప్పకుండా అధ్యయనం చేస్తామని ఉబెర్ ప్రతినిధి బృందం తెలిపింది. హైదరాబాద్‌కు సమీపంలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉబెర్ ప్రతినిధులకు వివరించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించే ఈ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేకమైనదన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామనీ, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయానికి 25 కిలోమీటర్ల దూరంలోనే ఫ్యూచర్ సిటీ ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గత డిసెంబర్‌లో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి సీఈఓ దారా ఖోస్రోషాహి ఆసక్తి చూపించారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీవో) మధు కన్నన్, ఉబెర్ ఇండియా సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

గుజరాత్‌కు వంద శాతం..
తెలంగాణకు 45 శాతమే

హైదరాబాద్ : నిధులు తేవడం కోసమే కేంద్ర ప్రభుత్వంతో సయోధ్యతోపాటు ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులను కలుస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు మాత్రం ఆశించిన స్థాయిలో రావడం లేదు. కాగ్ నివేదికలోని గణాంకాలే ఇందుకు నిదర్శనం. గత ఆర్థిక సంవత్సరం (202526) లో మార్చి నాటికి గుజరాత్‌కు రూ.20,010.78 కోట్ల గ్రాంట్లు విడుదల చేయాల్సి ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే మార్చి నాటికి రూ.20,006.37 (99.98 శాతం) కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. అంటే దాదాపు వంద శాతం గ్రాంట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు గత ఆర్థిక సంవత్సరంలో రూ.22,782.50 కోట్లు రావాల్సి ఉన్నది. మార్చి నాటికి రూ.10,422.98 (45.75 శాతం) నిధులు మాత్రమే విడుదలయ్యాయి. తెలంగాణకు రావాల్సిన గ్రాంట్లలో రూ.12,359.52 (54.25 శాతం) కోట్లు మోడీ సర్కారు కోత విధించడం గమనార్హం. హిమాచల్ ప్రదేశ్‌కు 94.68 శాతం నిధులు, చత్తీస్‌ఘడ్‌కు 90.96 శాతం నిధులు, అస్సాంకు 84.77 శాతం నిధులు, మధ్యప్రదేశ్‌కు 70.28 శాతం నిధులు, ఆంధ్రప్రదేశ్‌కు 62 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) మార్చి నివేదికను విడుదల చేసింది. అందులో కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్ల వివరాలను ప్రకటించింది.

రూ.24,166 కోట్లు విడుదలయ్యేనా?

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202627) బడ్జెట్‌లో కేంద్ర గ్రాంట్లలో రూ.24,166 కోట్లు వస్తాయని అంచనా వేసింది. 202526 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.10,422.98 (45.75 శాతం) కోట్లు మాత్రమే వచ్చాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.21,636.15 కోట్లు అంచనా వేస్తే రూ.7,913.08 (36.57 శాతం) కోట్ల నిధులే వచ్చాయి. 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.41,259.17 కోట్ల గ్రాంట్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. కానీ రూ.9,729.91 (23.58 శాతం) నిధులు మాత్రమే విడుదలయ్యాయి. 202223 ఆర్థిక సంవత్సరంలో రూ.41,001.73 కోట్ల నిధులు వస్తాయని అంచనా వేసింది. కానీ రూ.13,179.21 (32.14 శాతం) కోట్ల నిధులు మాత్రమే వచ్చాయి. 202122 ఆర్థిక సంవత్సరంలో రూ.38,669.46 కోట్ల గ్రాంట్లు విడుదలవుతాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. కానీ రూ.8,619.26 (22.29 శాతం) నిధులు మాత్రమే విడుదల కావడం గమనార్హం. అంచనా వేసిన నిధుల్లో కనీసం సగం కూడా ఇవ్వకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏటా వివక్షను చూపుతున్నది. అందుకు ఈ గణాంకాలే నిదర్శనం. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అనేక దేశాల్లో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశమున్నది.

బండి సంజయ్ కుమారుడి పైలుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలి

హైదరాబాద్ : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేసి విదేశాలకు పారిపోకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమెమాట్లాడారు. బండి భగీరథ్ పై గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పటికీ బండి సంజయ్ ప్రధానితో వేదిక పంచుకోవటం శోచనీయమని అన్నారు. బడాబాబుల పిల్లలు ఏం చేసిన సరే పోలీసులు చర్యలు తీసుకోరన్న అభిప్రాయం ప్రధాని సభతో ప్రజల్లోకి వెళ్లిందన్నారు. నిందితులను దేశం దాటించే అలవాటు బీజేపీకి ఉందని గుర్తు చేశారు. ప్రజ్వల్ రేవణ్ణ కేసులో అది నిరూపితమైందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫొటోలు బయటకు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫోటోలు బయటకు వస్తే వారు జీవితం నష్టపోయే ప్రమాదం ఉంటుం దన్నారు. ఫోటోలు పోస్ట్ చేసిన సోషల్ మీడియా ఎకౌంట్లను గుర్తించి వారిని అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. రాజకీయాల్లో లేని బండి సంజయ్ కుమారుడి విషయంలో రాజకీయాలను చేయటం తనకు ఇష్టం లేదని బాధితురాలికి న్యాయం జరగాలన్నదే తన అభిమతమన్నారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదాపై మాట్లాడలేదనీ, హోదా విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదనీ, బీఆర్ఎస్ ప్రశ్నించలేదని విమర్శించారు. తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పిన పీఎం ఆంధ్రాకు పైసలు ఇచ్చి వెళ్లిపోయారని మండిపడ్డారు. మహిళా బిల్లు, జన గణనలో కుల గణన గురించి ఒక్క మాట మాట్లాడలేదనీ, 16 రాష్ట్రాల్లో ప్రాజెక్ట్ లకు జాతీయ హోదా ఇచ్చి తెలంగాణకు ఎందుకు ఇవ్వరంటూ ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి కి జాతీయ హోదా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. దీనిపై తాము పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లులకు ఆమోదం తెలుపాలని మరోసారి డిమాండ్ చేశారు. జనగణ నలో కుల గణన కాలంతో పాటు సబ్ క్యాస్ట్, ప్రజల సామాజిక స్థితిగతులు తెలుసుకునేలా వివరాలు పొందుపర్చాలని కేంద్రాన్ని కవిత కోరారు. మహిళ బిల్లులో ఓబీసీ మహిళల సబ్ కోటా ఉండాల్సిందేన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ కవిత మండ పడ్డారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి కి జాతీయ హోదా కోసం ప్రధాని మోడీకి లేఖ రాయాలని రేవంత్ ను కోరారు. ఇప్పటి వరకు కూడా పాల మూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో ఒక్క రివ్యూ కూడా చేయలేదని కవిత విమర్శించారు. పోలవరం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడిని చూసైన నేర్చుకోవాలని రేవంత్ కు సూచించారు. పాలమూరు రంగారెడ్డి లాంటి పరిస్థితే ఉన్న అప్పర్ భద్రకు కూడా జాతీయ హోదా ఇచ్చారని కవిత గుర్తు చేశారు. గోదావరి నీటి వాటాలో పావు శాతం, కృష్ణాలో అర శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగంలోకి తేవడం లేదని కవిత విమర్శించారు. ఆంధ్రాలో మాత్రం వాళ్ల వాటాకు మించి నీళ్లు వాడుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారన్నారు.

రేపటి నుంచి సీపీగెట్ దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్: ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 15 నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 సంప్రదాయ విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు బుధవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, వీసీలు ఎం.కుమార్(ఓయూ), ఉమేష్‌కుమార్ (శాతవాహన), శ్రీనివాస్ (పాలమూరు), సూర్య ధనుంజయ్ (చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ), కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం, సీపీగెట్ మాజీ కన్వీనర్ పాండురంగారెడ్డి, ప్రత్యేక అధికారి బి.వెంకట్ రామ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం.

ఖాళీలపై స్పష్టత ఇస్తేనే..

విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు. ఓయూ వీసీ కుమార్ మాట్లాడుతూ సీఎం పీహెచ్‌డీ ఫెలోషిప్‌ల పేరిట 200 మందికి నెలకు రూ.5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఆచార్యుల విదేశీ పర్యటనలకు రూ.10 కోట్లు కేటాయించామన్నారు.

చైనాలో ట్రంప్

వాషింగ్టన్/బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మూడు రోజుల పర్యటనలో భాగంగా బీజింగ్‌కు చేరుకున్నారు. తొమ్మిదేండ్ల తర్వాత బీజింగ్ పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడికి విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. చైనా పతాకాల రెపరెపల మధ్య ఎర్రతివాచీపై యూఎస్ అధ్యక్షుడి అడుగులు ముందుకు సాగాయి.

ట్రంప్‌తో పాటు మస్క్, టిమ్‌కుక్..

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చల కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు తాను కూడా బీజింగ్‌కు వెళ్లినట్టు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పేర్కొన్నారు. అమెరికా అధికారులతో పాటు యాపిల్ సీఈవో టిమ్‌కుక్, ఎన్‌విడియాకు చెందిన జెన్సన్ హువాంగ్ వంటి దేశ అగ్రశ్రేణి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు చైనాకు వెళ్లినట్టు తెలుస్తోంది. దీంతో చైనాతో అమెరికా టెక్‌కు సంబంధించి పెద్ద ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి.

*** హార్ముజ్‌ను తెరిచేలా ఇరాన్‌ను ఒప్పించండి**

హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేలా ఇరాన్‌ను ఒప్పించాల్సిందిగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ సహా పలువురు మంత్రులు, అధికారులు చైనాపై ఒత్తిడి తెస్తున్నారు. ఇరాన్ యుద్ధాన్ని చైనా బాహాటంగానే వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమ స్యలను పరిష్కరించుకోవాలని ఇరు పక్షాలకు సూచిస్తోంది.

*** నేడు జిన్‌పింగ్‌తో భేటీ**

బుధవారం సాయంత్రం బీజింగ్ చేరుకున్న ట్రంప్ లాంఛనప్రాయమైన స్వాగత కార్యక్రమం అనంతరం తాను బస చేసే హోటల్‌కు చేరుకున్నారు. గురువారం అధికారిక విందుకు హాజరైన తర్వాత శుక్రవారం జిన్‌పింగ్‌తో చర్చలు జరుపుతారు. అనంతరం అమెరికతిరిగి పయనమవుతారు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో గత సంవత్సరం అక్టోబరులో ఆసియా 'పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు జరిగినప్పుడు ట్రంప్, జిన్‌పింగ్ సమావేశమయ్యారు. ఆ తర్వాత ఇరువురు నేతలు భేటీ కావడం ఇదే మొదటిసారి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ చైనాలో పర్యటించడం ఇది రెండోసారి. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి బీజింగ్ వచ్చారు. జిన్‌పింగ్ ఈ సంవత్సరం చివరలో అమెరికాలో పర్యటించే అవకాశం ఉంది.

విజయ్ @ 144

చెన్నై: తమిళనాట అధికారపార్టీ టీవీకే.. బుధవారం అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో నెగ్గింది. మ్యాజిక్ ఫిగర్ 118 కాగా.. 144 అనుకూల ఓట్లు సాధించింది. అన్నాడీఎంకేలోని ఈపీఎస్ వర్గం ఎమ్మెల్యేలు 22 మందే వ్యతిరేకించారు. ఐదుగురు తటస్థంగా ఓటు వేశారు. వారిలో నలుగురు పీఎంకే, ఒక భాజపా ఎమ్మెల్యే ఉన్నారు. ఎన్డీయేలోని ఏఎంఎంకే ఎమ్మెల్యే సైతం టీవీకేకు మద్దతుగా ఓటేశారు. ఓట్ల లెక్కింపు తర్వాత టీవీకే బలం 108 కాగా, తిరుచ్చి తూర్పు స్థానానికి విజయ్ రాజీనామా చేశారు. తిరుపత్తూర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ సేతుపతి ఎన్నికపై అక్కడ ఒక్క ఓటుతేడాతో ఓడిన పెరియకరుప్పన్ మద్రాస్ హైకోర్టుకు వెళ్లగా.. సేతుపతి ఓటు వేయకూడదని కోర్టు చెప్పింది. హైకోర్టు ఉత్తర్వులపై స్టే కోసం ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లగా అసెంబ్లీలో ఓటింగ్ ముగిశాక అనుకూల ఉత్తర్వులు వచ్చాయి. స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఓటు వేయలేదు. ఇలా టీవీకేకు 3 ఓట్ల బలం తగ్గింది. బుధవారం బలపరీక్షలో 171 మంది ఎమ్మెల్యేలు పాల్గొనగా.. డీఎంకే, డీఎండీకే ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

కదులుతున్న నీట్ లీక్ డొంక

జైపుర్, పుణె, దిల్లీ, ముంబయి: నీట్ యూజీ ప్రశ్న పత్రం లీక్ డొంక కదులుతోంది. కేసు దర్యాప్తును చేపట్టిన సీబీఐ ఇప్పటివరకూ ఐదుగురిని అరెస్టు చేసింది. రెండు డజన్ల మందిని అదుపులోకి తీసుకుంది. మరోవైపు దేశవ్యాప్తంగా సంస్థ పలుచోట్ల సోదాలు నిర్వహించింది. అనుమానితులకు చెందిన పలు డిజిటల్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను సీజ్ చేసింది. వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపింది. అరెస్టయిన వారిలో రాజస్థాన్‌లోని జైపుర్‌కు చెందిన మంగీలాల్ బివాల్, వికాస్ బివాల్, దినేశ్ బివాల్ ఉన్నారు. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన యశ్ యాదవ్, మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన శుభం ఖైర్నార్‌లనూ సీబీఐ అరెస్టు చేసింది. ఖైర్నార్‌ను సీబీఐ దిల్లీకి తరలించింది. ఈ కేసులో పెద్ద తలకాయలు ఉన్నాయని, వారిని రక్షిస్తున్నారని, తనలాంటి సామాన్యులను వేధిస్తున్నారని ఓ నిందితుడు ఆరోపించారు. జైపుర్‌లో అతడిని కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకెళ్తుండగా మీడియాతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్‌లో నీట్ ప్రశ్న పత్రం లీకైనట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో మొత్తం పరీక్షను మంగళవారం జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) రద్దు చేసిన సంగతి తెలిసిందే. 23 లక్షల మంది విద్యార్థులకు మళ్లీ పరీక్షను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ సూచనలతో దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. దీంతో ఈ కేసును తొలుత దర్యాప్తు చేసిన రాజస్థాన్ ప్రత్యేక ఆపరేషన్స్ గ్రూప్‌తో కలిసి సీబీఐ విచారణ జరుపుతోంది.

పలువురి విచారణ

నీట్ యూజీ ప్రశ్నప్రతం లీక్‌కు సంబంధించి సికార్, ఝుంఝునూ, అలవర్, జైపుర్ సిటీ, జైపుర్ గ్రామీణ సంయుక్త పోలీసుల బృందాలు.. 150 మందికిపైగా విద్యార్థులను విచారించాయి. లీక్‌లో కోచింగ్ సెంటర్ల పాత్ర నేరుగా ఉన్నట్లు ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఒక కన్సల్టెంట్, విద్యార్థుల ద్వారా అనేక ఛానళ్లలో 'గెస్ పేపర్' పేరుతో పీడీఎఫ్ సర్కులేట్ అయింది. గెస్ పేపర్‌ను ప్రింట్ తీసి విద్యార్థులకు అందించిన దుకాణ యజమానినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

'బైసర్'తో ఏటా లక్ష మందికి ఉద్యోగాలు

అమరావతి: 'భవిష్యత్తులో అమరావతి నుంచే పెద్ద ఎత్తున వైద్యులు తయారు కావాలి. వైద్యులే కాదు నర్సులు, పారా మెడికల్ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరూ ఇక్కడి నుంచే రావాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అమరావతిలోని నిడమర్రులో కిమ్స్ వైద్యశాలల ఆధ్వర్యంలో నిర్మించనున్న బొల్లినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (బైసర్) సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. బైసర్ నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయం, వైద్య కళాశాల, కార్పొరేట్ ఆసుపత్రి, పరిశోధన కేంద్రాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే స్కిల్ యూనివర్సిటీ ద్వారా వైద్యారోగ్య రంగంలో ఏటా లక్ష మందికి ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది ఇదే సమయానికి బైసర్ ఫేజ్ 1 పనులు పూర్తి కావాలని ఆకాంక్షించారు. దానికి తానే ప్రారంభోత్సవం చేస్తానన్నారు. పనులు వేగంగా సాగడానికి అవసరమైతే ఎస్కార్ట్ ఆఫీసర్‌ను ఇస్తామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు డా.బొల్లినేని భాస్కరరావు కిమ్స్ ఆసుపత్రుల్ని నెలకొల్పారని పేర్కొన్నారు. ఆయనలా అమరావతి అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. పీ4 ద్వారా 5 వేల మందిని దత్తత తీసుకోవాలని భాస్కరరావును సీఎం కోరారు. కిమ్స్ లాంటి సంస్థలు వైద్యంతో పాటు ప్రివెంటివ్ హెల్త్ కేర్ అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలివీ..

అనుమతులిచ్చే బాధ్యత నాది..

'రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలు, సంస్థలకు ఆటోపైలట్ మోడ్‌లో అనుమతులిచ్చే బాధ్యత నాది. సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించాల్సిన బాధ్యత పారిశ్రామికవేత్తలదే. విద్య, వైద్యంలో ఏపీ తిరుగులేని స్థానంలో ఉండాలి. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఇప్పుడు విస్తరించి రూ.30 వేల కోట్ల ఆస్తిగా మారింది. అమరావతిలో వైద్య కళాశాల, స్కిల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు ద్వారా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించనుంది. ఇక్కడ 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. 250 మెడికల్ సీట్లు, వెయ్యి నాన్ మెడికల్ సీట్లు, నర్సింగ్, డెంటల్, ఫిజియోథెరపీ రంగాల్లో ఉపాధి లభించనుంది. వైద్యులతో సమానంగా నర్సులకూ డిమాండ్ ఉంది. వారికి వైద్యంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ నేర్పించాలి.

2028కే స్టీల్‌ప్లాంట్ ఫేజ్-1..

ఇటీవల అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాం. 2028 డిసెంబర్ నాటికల్లా ఫేజ్ 1 పనులు పూర్తి కావాలని మిత్తల్‌కు చెప్పాను. విశాఖలో గూగుల్‌కు శంకుస్థాపన చేశాం. 2028 ఆగస్టు 15 నాటికి పనులు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించాలని సూచించాను. శంకుస్థాపన కంటే ముందే ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పండని అడుగుతాను. యువతకు వీలైనంత త్వరగా ఉద్యోగాలు రావాలనేదే నా ఆలోచన.

40 ఏళ్లలోనే తినేస్తున్నాం

మనిషి వయసు 120 ఏళ్లని బాబా రాందేవ్ చెబుతారు. మనం 120 ఏళ్లలో తినాల్సిన ఆహారం 40 ఏళ్లలో తినేస్తున్నాం. శారీరక శ్రమ చేయడం లేదు. దీంతోనే రకరకాల రోగాలు వస్తున్నాయి. మితంగా పోషకాహారం తీసుకోవాలి. మితిమిరిన ఎరువులతో వ్యవసాయంతో అన్నింటినీ రసాయనాల మయం చేసేశాం. అందుకే రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తున్నాం. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తున్నాం. ఇటీవల కృష్ణా నదిపై ఒక్క వంతెన ప్రారంభిస్తేనే అద్భుతంగా ఉంది.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

* శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి

నల్లగొండ,ప్రజాస్ఫూర్తి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ టిటిడిసి లో నియోజకవర్గ స్థాయి సర్పంచులు, కార్పొరేటర్లు , ప్రజాప్రతినిధులకు విద్యపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భాన్నిపురస్కరించుకొని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే విద్య ఉంటుందో అక్కడఅభివృద్ధిజరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 8 శాతం విద్య కోసం కేటాయిస్తున్నదని తెలిపారు. ప్రతి సర్పంచ్, కార్పొరేటర్ నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యా బోధన, మౌలిక వసతులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యా కిట్‌లు, యూనిఫామ్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం గా విద్యా వారోత్సవం నిర్వహించడంజరుగుతున్నదని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయులు సావిత్రిబాయి పూలే,జ్యోతిరావు పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 98.47 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ కూడా అందిస్తున్నదని వెల్లడించారు. జిల్లాలో 43 పీఎం శ్రీ పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నందున బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని చెప్పారు.పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు దోహదం చేస్తున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ కోరారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎన్నో నిధులను కేటాయిస్తున్నదని, విద్యతో సమాజంలో మార్పు వస్తుందని, పేద విద్యార్థులకు ఇంటిగ్రేట్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు.ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ లు, ల్యాబ్స్ ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ పున్నా జ్ఞానేశ్వరి,సర్పంచులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు పీ.శేషారెడ్డిని బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరామర్శించారు.అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే యోగక్షేమాలు తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, నాయకులు రుద్ర అశోక్, వేణు యాదవ్, పాపిరెడ్డి, సాయిలు యాదవ్, రాయి విగ్నేష్, మైలారం రాజు, సాయి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకం

* కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ, సీసీ రోడ్ల సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షుడు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, పీఆర్ డీఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మద, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, వాసిరెడ్డి మురళి, సర్వారం సర్పంచ్ భూక్యా సునీత, విద్యానగర్ సర్పంచ్ భూక్యా శాంతిశ్రీ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మిషన్ భగీరథ కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని 15వ డివిజన్ కార్పొరేటర్ సుప్రియ డిమాండ్ చేశారు. రామవరం మార్కెట్ ఏరియాలో మిషన్ భగీరథ తవ్వకాల కారణంగా రోడ్డు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సుప్రియ బుధవారం సంబంధిత ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. దెబ్బతిన్న రహదారి వల్ల వాహనదారులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని గుర్తించారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రజాస్ఫూర్తి,వనపర్తి జిల్లా : వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో దంత వైద్యుడు ప్రణయ్ కుమార్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన సమర్త్ సాయినాథ్ డెంటల్ హాస్పిటల్ ను బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతుందని, నేటి సమాజంలో మనుషుల అవసరార్థం ఆస్పత్రులు ఎంతో అవసరమని ప్రజాసేవలో ఆసుపత్రులే మొదటి వరుసలో ఉంటాయని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని వైద్య వృత్తిలో ఉండి నిరుపేదలకు సేవ చేయడం గర్వించదగిన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్యులు నిస్వార్థంగా వైద్య సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

వలిగొండ,ప్రజాస్ఫూర్తి : మండల కేంద్రంలో ఎఫ్ ఎస్ సి ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని అన్నారు ఎఫ్ ఎస్ సి ఏ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి ఎఫ్ ఎస్ సి ఏ సభ్యులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలకు రక్షణ కరువు

* షాద్‌నగర్ పురపాలిక అశ్రద్ధపై వెల్లువెత్తుతున్న విమర్శలు

ప్రజాస్ఫూర్తి , షాద్ నగర్ : షాద్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ భూముల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. పురపాలక అధికారుల అశ్రద్ధ కారణంగా పలు కాలనీల్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతూ వివాదాలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా గతంలో మేజర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు వెలిసిన 'నాన్‌లేఅవుట్' స్థలాల విషయంలో ఈ సమస్య తీవ్రంగా ఉంది.

డ్రీమ్‌ల్యాండ్ కాలనీలో వివాదం..

పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని డ్రీమ్‌ల్యాండ్ కాలనీలో తాజా వివాదం వెలుగులోకి వచ్చింది. 19992000 ప్రాంతంలో లేఅవుట్ అనుమతులు లేకుండానే ఇక్కడ ప్లాట్లు విక్రయించారు. 2005లో నిబంధనల ప్రకారం 10 శాతం స్థలాన్ని (ఓపెన్ స్పేస్) కేటాయించినప్పటికీ, ఆ స్థలాన్ని ఓ ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు మరియు ఒక స్థానిక నాయకుడు ఆక్రమించారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పాఠశాల సమీపంలో నిర్మాణాలు చేపట్టడంతో పురపాలక కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా, ప్రస్తుతం ఆ పనులను నిలిపివేశారు. అయితే, ఆక్రమణలను పూర్తిగా తొలగించకపోవడంపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరువర్గాల వద్ద వేర్వేరు పత్రాలు ఉండటం ఇప్పుడు గందరగోళానికి దారితీస్తోంది.

* అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా?

గతంలో నాన్‌లేఅవుట్ పరిధిలోని ప్లాట్లను హెచ్ఎండీఏ క్రమబద్ధీకరించినప్పటికీ, వాటిలోని ప్రభుత్వ భూములపై పురపాలిక దృష్టి సారించలేదు. బౌండరీలు ఏర్పాటు చేయకపోవడంతో 10 శాతం కేటాయించిన స్థలాలు ఇతరుల పరమవుతున్నాయి. మరో వార్డులోనూ ఇటువంటి సమస్యలే ఎదురవుతున్నాయి. అసలు పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ,ఎంత మేర ఉన్నాయనేదానిపై పురపాలిక వద్ద స్పష్టమైన రికార్డులు లేకపోవడం గమనార్హం.

పూర్తిస్థాయి సర్వే నిర్వహిస్తాం

గతంలో మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో అనుమతులు లేని వెంచర్ల వల్ల కొన్ని పొరపాట్లు జరిగాయి. త్వరలోనే పట్టణంలోని ప్రభుత్వ స్థలాలపై పూర్తిస్థాయి సర్వే నిర్వహిస్తాం. ప్రభుత్వ భూములను గుర్తించి, వాటికి రక్షణ కంచెలు ఏర్పాటు చేసి కాపాడుతాం.

- సునీతారెడ్డి, కమిషనర్, షాద్‌నగర్ పురపాలిక

తరుగు పేరిట రైతుల దోపిడీ

* క్వింటాకు 5 కిలోల కోతపై ఏఐకేఎస్ ఆగ్రహం

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు ఐదు కిలోల తరుగు తీయడం రైతులను నిలువు దోపిడీ చేయడమేనని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం ఆరోపించారు. మండల పరిధిలోని పెనగడప గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా ప్రతినిధి బృందంతో కలిసి పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తీసుకొస్తే తరుగు పేరుతో కోతలు విధించడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు కోత పెట్టిన ధాన్యం విలువను లెక్కించి సంబంధిత రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గిడ్డంగి, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, నీడలా సుధాకర్, కట్ట నాగయ్య, ఉదయ్, నవీన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దబండ చెక్‌పోస్ట్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితిక పంత్

ప్రజా స్ఫూర్తి , కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా: జిల్లా ఎస్పీ నితిక పంత్ బుధవారం కౌటాల ప్రాంతంలోని పశువుల విక్రయశాలను పరిశీలించి అక్కడి నిర్వాహకులు మరియు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పశువులకు సరిపడా నీరు, దాణా, గడ్డి అందించేలా చర్యలు తీసుకోవాలని, వాటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే ఆవుల కొనుగోలు, అమ్మకాలు సంతలలో నిషేధమని స్పష్టం చేశారు. పశువుల రవాణా, విక్రయాలకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం సిర్పూర్ టి మండలంలోని పెద్దబండ చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన ఎస్పీ గారు అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బంది కి పలు సూచనలు అందించారు. చెక్‌పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సరైన ధ్రువపత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ రవాణాను అరికట్టడంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌటాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్ ఐ డొలకసి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

వలిగొండ, ప్రజాస్ఫూర్తి : మండల కేంద్రానికి చెందిన కొండూరు స్వాతి నగేష్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని సకాలంలో ప్రభుత్వం లబ్ధిదారులకు బిల్లులు అందజేయడం జరుగుతుందని అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి ప్రజా ప్రతినిధులు కొండూరు ఆంజనేయులు కొండూరు సాయి కొండూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసి రాజ్యాధికార పాదయాత్ర ప్రారంభం

రఘునాథపల్లి, ప్రజాస్ఫూర్తి : బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ (రాఘవన్న) పాదయాత్ర చేపట్టారు. బుధవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలోని బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న కోట నుండి ఇట్టి పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రకు తెలంగాణ ప్రొటక్షన్ ఫోర్స్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరై రాఘవేంద్ర గౌడ్ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 8 దశాబ్దాలు కావస్తున్నా వెనుక బడిన తరగతులుగా (బీసీలు) ఎందుకు మిగిలిపోయారని, పార్టీలు ఎన్ని మారిన బీపీలమైన మన తలరాతలు మారలేదని అన్నారు. నాటి నుండి నేటి వరకు అగ్రవర్ణ పాలకుల చేతిలో ఎందుకు దగా పడుతున్నాం. ఓట్లు మనవి సీట్లు వాళ్లవి అనే పంథా. ఇంకెన్నాళ్లు కొనసాగనిద్దాం అని అన్నారు. మన జతుకులు మారాలన్నా మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలనా రాజకీయంగా మన వాటా మనకు దక్కాలన్నా, ఆర్థిక పరిపుష్టి చేకూరాలన్నా బీసీ రాజ్యం రావడమే ఏకైక మార్గం అని అన్నారు. బీసీలమంతా కదం తొక్కి జంగ్ సైరన్ మోగించాల్సిన సమయం వచ్చిందని. ఇకనైన మోల్కొందాం బీసీ రాజ్యం సాధించుకుందాం. బీసీ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బీసీ రాజ్యాధికార వెదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ (రాఘవన్న) చేపడుతున్న రాజ్యాధికార పాదయాత్రను విద్యార్థులు, యువకులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, మోధావులు, మహిళలు, కవులు, కళాకారులు, రాజకీయ నాయకులు, సబ్బండ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని కదం తొ క్కుదాం బీసీ రాజ్యాన్ని సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. మన యువ నాయకుడు మిత్రులు రాఘవేంద్ర గౌడ్ పాదయాత్ర రాజ్యాధికార పాదయాత్ర పేరుతో ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టడం చాలా అభినందనీయం చాలా సంతోషం మనస్ఫూర్తిగా నేను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, మధుసూదన్ గౌడ్, హరిబాబు, వంశీ, సంజీవ అలియాస్ (తల్వార్ తాత), మహేష్, కొ ఎండా లలిత.. స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ను కలిసిన ఎం. రఘునాథ్ యాదవ్

సైబరాబాద్ ప్రజా స్ఫూర్తి: తెలంగాణ ప్రభుత్వ యాదవ కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ యం. రఘునాథ్ యదా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఐటీ ఉద్యోగుల భద్రత, సైబరాబాద్ పరిధిలో సాధారణ ప్రజలకు మరింత మెరుగైన రక్షణ కల్పించడం, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలపై చర్చించినట్లు తెలిపారు. ప్రజల భద్రత విషయంలో సైబరాబాద్ పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలు అభినందనీయమని రఘునాథ్ యాదవ్ పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ అధికారులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలకు భరోసా కల్పించే విధంగా సైబరాబాద్ పోలీసులు సేవలందించడం ప్రశంసనీయమని కొనియాడారు.

కాసులబాద్‌లో వైభవంగా వీరాంజనేయ స్వామి ఆలయ స్లాబ్ పనులు

* ఆలయ నిర్మాణానికి యువకుల ఆర్థిక చేయూత



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : కాసులబాద్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ కుమార్ నాయక్, ఉప సర్పంచ్ ధీమ గణేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిర్మాణంలో భాగంగా బుధవారం ఆలయ స్లాబ్ పనులను గ్రామస్తుల సమక్షంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన యువకులు ధీమ కుమార్, ధీమ శ్రీశైలం దాతలుగా ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందించారు. చిన్న వయసులోనే ఆధ్యాత్మిక చింతనతో, సామాజిక బాధ్యతగా ఆలయ నిర్మాణానికి పూనుకోవడం విశేషం. వీరి దాతృత్వాన్ని గ్రామ పెద్దలు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. త్వరలోనే ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, గ్రామాన్ని ఒక చక్కని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బక్రీద్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

– జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను నివారించడంపై బుధవారం రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ నిర్వహించిన వీడియో కాన్ఫెరెన్స్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ పండుగ రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారాభివృద్ధితోనే పట్టణాభివృద్ధి

* మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి..

నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : నల్లగొండ పట్టణం వేగంగా అభివృద్ధి చెందాలంటే వర్తక వాణిజ్య పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెందాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన అనిత షారీస్ సెంటర్ ను, ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాహాది శుభకార్యాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా నల్లగొండలోనే అన్ని కంపెనీల బ్రాండెడ్ సారీస్ అందుబాటులోకి ఉండడం వలన సమయం ఖర్చు ఆదా అవుతుందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అనిత సారీస్ ఓనర్, కందిమల్ల సైదిరెడ్డి కార్పొరేటర్ పెళ్లి కృష్ణంరాజు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట , నూతన దేవాలయ ప్రారంభోత్సవం

ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ : చెగూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట , నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తోపాటు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ మంత్రి మహమూద్ ఆలీ, శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, నరేందర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ సంతోష విట్టల్, బీఆర్ఎస్ నాయకులు సత్య నారాయణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శిశు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

* జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: శిశు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి హేమలత భార్గవి సోమవారం తెలిపారు.డ శిశువును 3 లక్షలకు అమ్మిన తల్లి తండ్రులు కూల్చరం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులు తమ 4 వ శిశువును అమ్ముకున్నారనే విషయం మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టడం జరిగింది. విచారణలో కన్న తల్లి తండ్రులు తమ పాపను 3 లక్షలకు అమ్ముకున్నారని నిర్ధారించుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ లో తగు చర్యల కొరకై పిర్యాదు చేశారు. ఇట్టి విచారణలో తెలిసినది కూల్చరం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులకు ఇది వరకే ముగ్గురు సంతానం ఉండగా బుధవారం మెదక్ లోని మాతా శిశు దవఖానలో ఆడ పాప జన్మించింది. పాపను దంపతులిద్దరూ 3 లక్షలకు కొంత మంది మధ్యవర్తుల ద్వారా అల్లినగర్, ములుగు మండలం సిద్దిపేట జిల్లాకు చెందిన దంపతులకు విక్రయించారు.పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పాపను మహిళా శిశు సంక్షేమ అధికారులకు అప్పగించడం జరిగింది. అధికారులు సంబంధిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు పాపను తదుపరి సంరక్షణ నిమిత్తం సంగారెడ్డి లోని శిశుగృహ కు తరలించి ఆశ్రయం కల్పించారు. జిల్లాలో అక్రమ దత్తత తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలంటే ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారం మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలనీ తెలిపారు.

వేలాది మంది చేనేత కార్మికులకు ఆరోగ్య భరోసా కల్పించాం

* జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ శ అనురాగ్ జయంతి, ప్రత్యేక చొరవతో యాదాద్రి భువనగిరి జిల్లాలో చేనేత కార్మికుల ఆరోగ్య భద్రత , సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించారు.చేనేత కార్మికులు వృత్తిరీత్యా ఎదుర్కొనే కీళ్ల నొప్పులు, వెన్నునొప్పులు, రక్తపోటు, మధుమేహం, కంటి చూపు సమస్యలు , ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు తగిన వైద్య సేవలు అందించేందుకు కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ అనురాగ్ జయంతి,ఆదేశానుసారం జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్ , ఆప్తమాలజీ స్పెషలిస్ట్ వైద్యులతో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని మొత్తం 10,323 మంది చేనేత కార్మికులను లక్ష్యంగా చేసుకొని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ, హ్యాండ్లూమ్ & టెక్స్టైల్స్ శాఖల సమన్వయంతో ఏప్రిల్ 16 నుండి మే 13.వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలు ఆలేరు పట్టణంలోని గౌడ సంఘ భవనంలో ప్రారంభమై, సంస్తాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామం వరకు దాదాపు 20 రోజులపాటు వివిధ మండలాల్లో నిర్విరామంగా కొనసాగించారు. ప్రతి చేనేత కార్మికుని ఆరోగ్యమే లక్ష్యం" అనే భావనతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాల ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 2,584 మంది చేనేత కార్మికులకు (పురుషులు - 1,288, మహిళలు - 1,296) ఉచిత వైద్య సేవలు అందించబడినవి విభాగాల వారీగా అందించిన సేవలు: జనరల్ మెడిసిన్ విభాగం: పురుషులు - 520, మహిళలు - 487, మొత్తం 1,007 మందికి ఉచిత వైద్య పరీక్షలు, చికిత్స , మందులు అందించారు. ఇందులో 79 మందిని మెరుగైన చికిత్స కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. ఆర్థోపెడిక్స్ విభాగం: పురుషులు - 347, మహిళలు - 399, మొత్తం 746 మందికి ఎముకలు మరియు కీళ్ల సంబంధిత సమస్యలకు ఉచిత వైద్య సేవలు మరియు మందులు అందించబడినవి. ఇందులో 83 మందిని తదుపరి చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు రిఫర్ చేయడం జరిగింది. ఆప్తమాలజీ (కంటి వైద్య) విభాగం: పురుషులు - 600, మహిళలు - 629, మొత్తం 1,229 మందికి కంటి పరీక్షలు, చికిత్స మరియు మందులు అందించబడినవి. ఇందులో 216 మందిని మెరుగైన చికిత్స కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. 1,006 మంది చేనేత కార్మికులకు కంటి అద్దాలు ఇవ్వడానికి గుర్తించారు. ఆరోగ్య శిబిరాల్లో పాల్గొన్న చేనేత కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ, జీవన శైలి మార్పులు, మధుమేహం , రక్తపోటు నియంత్రణ, కంటి సంరక్షణ, ఎముకల ఆరోగ్యం వంటి అంశాలపై వైద్య నిపుణులచే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. మనోహర్ హ్యాండ్లూమ్ & టెక్స్టైల్స్ శాఖ ఏడి శ్రీనివాస్ స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బంది , సంబంధిత శాఖల సిబ్బందిని కలెక్టర్ మమఅనురాగ్ జయంతి అభినందించారు.ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది చేనేత కార్మికులకు ఆరోగ్య భరోసా కల్పించగలిగామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య మరియు ఆరోగ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి యాదాద్రి భువనగిరి జిల్లాను "ఆరోగ్య జిల్లా"గా తీర్చిదిద్దేందుకు వైద్య ఆరోగ్య శాఖ, పంచాయత్ రాజ్ శాఖ, డి ఆర్ డిఏ, మునిసిపల్ శాఖ మరియు అనుబంధ శాఖల (లైన్ డిపార్ట్మెంట్లు) సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ అనురాగ్ జయంతి, పేర్కొన్నారు

బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ రవాణాపై నిఘా

* చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

వికరాబాద్, ప్రజాస్ఫూర్తి : రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని అక్రమ రవాణాను అరికట్టడానికి , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా క్షేత్రస్థాయిలో పర్యటించారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతారం గ్రామం వద్ద, అలాగే ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్టులను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆమె పలు కీలక సూచనలు చేశారు. తనిఖీల్లో భాగంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుండి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలి. ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు. ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, ధరూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, ఎస్.ఐ రాఘవేందర్ , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు

* జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటానికి నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.బుధవారం మిర్యాలగూడ పరిధిలోని వసుంధర,ఆర్.ఎస్.వి, అనంతసాయి,పారాబాయిల్డ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మొదటి ప్రాధాన్యతతో అన్లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. మిల్ పాయింట్‌కు వచ్చిన ప్రతి లారీని 12 గంటల లోపు అన్లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం లేదా రైతులకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరఫున ప్రతి మిల్ పాయింట్ వద్ద ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా కొంతమంది కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, మధ్యవర్తులు రైతులను మోసం చేస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. రైతుల కష్టార్జిత ధాన్యంపై ఎలాంటి అక్రమాలు, దోపిడీలు, బెదిరింపులు జరిగినా సహించబోమని స్పష్టం చేశారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో "తాలు" పేరుతో ఒక్కో ధాన్య బస్తాకు రెండు నుంచి మూడు కిలోల వరకు అధిక తూకం వేస్తూ రైతులను నష్టపరుస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. అదేవిధంగా మిల్లులకు ధాన్యం చేరుకున్న తర్వాత బస్తా కొద్దీ కటింగ్‌లు వేయడం, నాణ్యత పేరుతో రైతులపై అనవసర ఒత్తిడి తీసుకురావడం, "ఏ గ్రేడ్ ధాన్యం అని నిర్ధారించి ట్రక్ సీట్ రాసి మిల్లుకు పంపించిన తర్వాత మిల్లర్లు బి గ్రేడ్ కింద దిగుమతి చేసుకుంటామని రైతులను ఇబ్బంది పెడుతూ క్వింటాల్‌కు రూ.20 వరకు తగ్గించి చెల్లింపులు చేయడం వంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.ఇది చాలదన్నట్లు కొంతమంది లారీ యజమానులు, హమాలీలు బస్తాకు అదనంగా రూ.2 చెల్లిస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రైతుల బలహీన పరిస్థితిని ఆసరాగా చేసుకుని డబ్బులు డిమాండ్ చేయడం, బలవంతపు వసూళ్లకు పాల్పడడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ప్రతి అధికారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, రవాణాదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతుల నుండి ఎలాంటి అక్రమ వసూళ్లు చేసినా, అధిక తూకం వేయించినా, కటింగ్‌లు పెట్టినా, చెల్లింపుల్లో మోసాలకు పాల్పడినా సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే రైస్ మిల్లర్లు ప్రభుత్వ ధాన్యానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రైవేట్ ధాన్యాన్ని ముందుగా దించుకుంటే లేదా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న పది రోజుల పాటు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని, ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు.రైతులు ఎవరైనా ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, అదనపు వసూళ్లు, బెదిరింపులు, మోసాలకు గురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, ఎస్బి సీఐ ఆదిరెడ్డి,రూరల్ సిఐ పి.ఎన్.డి ప్రసాద్,రూరల్ ఎస్.ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలి

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అభివృద్ధి నూతన కమిటీ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. పదవులను న్యాయబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు పటేల్ రమేష్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు , దండ అరవింద్ రెడ్డి, ధరావత్ ధర్మ నాయక్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దేవరశెట్టి రవిశంకర్, అప్పల చార్యులు, పోతుగంటి వెంకటేశ్వర్లు, నకిరేకంటి భరత్ కుమార్, మనసాని నాగేశ్వరరావు, భారతి, చీదెళ్ల పర్వతాలు, చల్ల పాండయ్య, భువనగిరి వెంకన్న, మర్ల కరుణాకర్ రెడ్డి, లక్ష్మీకాంత్, పిల్లల భవాని, గుండె కృష్ణ, తెడ్ల పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

* మంత్రి వాకిటి శ్రీహరి

ప్రజాస్ఫూర్తి, షాద్నగర్: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు , పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం చేగూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , సీనియర్ కాంగ్రెస్ నేత కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ అవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీనివాస్, సురేష్, కావలి భీమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, సర్పంచులు బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ, మల్లేష్, పబ్బయి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్, సతీష్ పటేల్, కుమారస్వామి గౌడ్, సుదర్శన్ గౌడ్, కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ రాజు నాయక్ పెంటయ్య, మురళీ మోహన్ అప్పి, సాదిక్, ముబారక్ అలీఖాన్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన మేస్త్రి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

పలిగొండ, ప్రజాస్ఫూర్తి : మండల కేంద్రంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన గొల్ల ఉప్పలయ్య మేస్త్రి బుధవారం మృతి చెందారు పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఉప్పలయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున 20000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మలగ బీరప్ప ప్రధాన కార్యదర్శి పోలేపాక శంకర్ సింగారం వెంకటేశం మైసొల్ల నరసింహ పోలేపాక శ్రీశైలం పోలేపాక లచ్చయ్య బొంబాయి లక్ష్మయ్య పిట్టబోయిన నరసింహ గంగాధర్ రఘునందనం సింగారం లక్ష్మణ్ జన్నీ నరసింహ అంకిరెడ్డి దేవరాజు గొల్ల శంకర్ మేస్త్రీలు పాల్గొన్నారు. ఉప్పలయ్యకు సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎల్ఎం స్వామి పాల్గొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలపై అవగాహన

* కూసుమంచి ఏవో వాణి

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి : కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నిషేధిత హెచ్ టి పత్తి సాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు,నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ,మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీ బాబా , రైతులు పాల్గొన్నారు.

రియల్ రంగంతోనే నల్లగొండ నగరాభివృద్ధి

* **మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లూ!**

నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : అన్ని రంగాలలో సత్వరం అభివృద్ధి చెందాలంటే రియల్ ఎస్టేట్ రంగం పుంజు కోవాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పిల్లి కృష్ణంరాజు, దీపలా నాయక్, దీపికా ప్రవీణ్ రెడ్డి లు అన్నారు. బుధవారం పట్టణంలోని సాగర్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటుచేసిన నల్లగొండ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని వాళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి సూచిక రియల్ ఎస్టేట్ రంగమని రియల్ రంగం పుంజుకుంటేనే ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. వ్యాపారాలు పరిశ్రమలు విద్యాసంస్థలు రావాలంటే భూములు అవసరం అన్నారు. భూముల ప్లాట్ల కొనుగోలు అమ్మకాల వలన మున్సిపాలిటీకి ప్రభుత్వానికి ఆదాయం పెరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడానికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ కార్యాలయం యాజమాన్యం గొపగాని రాజశేఖర్,కారింగు నరేష్, నకిరేకంటి సైదులు. బైరు వెంకన్న. పనస చందు. తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

ప్రజా స్ఫూర్తి , పాలేరు: కుసుమంచి మండలం పాలేరు వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దవాకర్ టిఎస్ తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లోని ఏర్పాట్లను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

విద్యార్థుల కోసం తాగునీటి సదుపాయం ప్రారంభం

* **ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమం" లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మెదక్‌లో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా ప్రారంభిస్తూ, అదే సందర్భంగా ఆయన సహకారంతో కళాశాల ప్రాంగణంలో నిర్మితమైన ఆధునిక తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.విద్యా రంగంలో మెరుగైన వసతులు కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాల విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని గౌరవించి, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ఆధునిక తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నీటి శుద్ధి కేంద్రం సస్టైనబుల్ మార్కెట్ మోడల్ ఆధారంగా పనిచేసి, తక్కువ ఖర్చుతో విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభ్రమైన తాగునీటిని అందించనుంది. దీని ద్వారా ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ అనుకూల విధానాలకు ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ మున్సిపల్ చైర్మన్ కానుగ రాధిక , వైస్ చైర్మన్ దొంతి నగేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్య వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

* **ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. వైద్య రంగంలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని తయారు చేయడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్‌లో భువనగిరి ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. భువనగిరి ప్రాంత అభివృద్ధిలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మున్సిపల్ ఛైర్పర్సన్,తంగళ్ళపల్లి శ్రీవాణి వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల మండల, పట్టణ గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి తావులేకుండా చర్యలు

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ, ప్రజాస్ఫూర్తి, : జిల్లా లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ లో ఎలాంటి జాప్యం చోటు చేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగో లు ప్రక్రియను వేగవంతంగా నిర్వ హించాలని సూచించారు. బుధవారం లింగాల ఘనపురం మండలం లోని కుందారం, దేవరుప్పుల మండలం లోని కోలుకొండ, పాలకుర్తి మండలం లోని ఈరవెన్ను, అయ్యంగారి పల్లి, గూడూరు, స్టేషన్ ఘనపూర్ మండలం లోని శివునిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్లు, కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోలు చేసిన పరిమాణం, మిల్లులకు తరలించిన నిల్వలు, లారీల రాకపోకల పై కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే అన్‌లోడ్ చేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన పారదర్శకంగా నిర్వ హించి, కొనుగోలు అనంతరం వెంటనే రశీదులు అందజేయాల ని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా రవాణా ప్రక్రియ వేగవంతం చేయాలని, మిల్లుల వద్ద బాధ్యులను నియమించి బస్తాల దిగుమతి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రిజిస్టర్, ట్రక్ షీట్ పక్కాగా నిర్వహించాలని సూచించారు. సరిపడా హమాలీలను సమ కూర్చుకోవడంతో పాటు లారీలు త్వరగా వచ్చేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు. కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించా రు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులు, కేంద్ర నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏపీఎంలు, సీసీలు, కేంద్ర నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కేంద్రాల్లో నిర్లక్ష్యం లేదా ఆలస్యం చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని స్పష్టం చేస్తూ, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంబంధిత శాఖ జిల్లా అధికారులు, ఎం.ఏ.ఓ లు , క్లస్టర్ ఇంచార్జ్ లు, కొనుగోలు నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

* **కమిషనర్ బి. శరత్ చంద్ర**

నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం కమిషనర్ బి. శరత్ చంద్ర ఆధ్వర్యంలో సెక్షన్ హెడ్‌లు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, టీఎంసీలు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మేప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు శానిటరీ జవాన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నల్గొండ నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ ద్వారా ఫీడ్ బ్యాక్ నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని సూచించారు. నగర ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛమైన నల్గొండ లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహించనున్న ఇండీ పప్పీ అడాప్షన్ ప్రోగ్రామ్పై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో ఉన్న ఇండీ పప్పీల వివరాలను వార్డు వారీగా గుర్తించి నమోదు చేయాలని మేప్మా రిసోర్స్ పర్సన్స్, వార్డు అధికారులు మరియు శానిటరీ జవాన్లకు కమిషనర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను ఆదివారం నాటికి పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూ చిం చా రు. రా బో యే వా రం లో ఇండీ పప్పీ అడాప్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండీ పప్పీలను దత్తత తీసుకునే వారికి అడాప్షన్ సర్టిఫికెట్ అందజేయబడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొని ఇండీ పప్పీలను దత్తత తీసుకోవాలని, జంతు సంరక్షణ పట్ల బాధ్యతతో ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడానికి వెటర్నరీ & యానిమల్ హస్బెండరీ శాఖతో సమన్వయం చేసుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, మేప్మా సిబ్బంది, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

* **సర్పంచుల అవగాహన సదస్సులో ఎంపీడీవో జస్వంత్ కుమార్,ఎంఈఓ రాయల వీరస్వామి**

ప్రజా స్ఫూర్తి , కూసుమంచి:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగాఈనెల 11 నుండి 17 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో మూడవ రోజు కూసుమంచి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూసుమంచి మండల స్థాయి సర్పంచుల అవగాహన సదస్సును మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో జస్వంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని గ్రామ సర్పంచులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం అయ్యేలా సమన్వయం తోకృషి చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం 11 పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందని.. ఈ సంవత్సరం కూడా విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు వినియోగించుకుని విద్యార్థులను కార్పొరేట్ ,ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లోకే పంపాలనివిజ్ఞప్తి చేశారు.సర్పంచుల అవగాహన సదస్సులో మండలంలోని ప్రభుత్వపాఠశాలలస్థితిగతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు విద్యార్థుల పెంపు తదితర అంశాలపై వివరించారు. ఈ సంవత్సరం ప్రారంభమయ్యే బ్రేక్ ఫాస్ట్ గురించి అవగాహన కల్పించారు .రేపటినుండి ప్రారంభం కాబోయే బడిబాటకార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా గ్రామ సర్పంచులు కూడా కృషి చేయాలని పేర్కొన్నారు.అవగాహన సదస్సులో కూసుమంచి సర్పంచి కొండా కృష్ణవేణి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడంస్కావెంజర్స్ ను నియమించడం లక్షలాది రూపాయల విద్యారంగానికి కేటాయించటం హర్షించదగిన పరిణామం అని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు ,మల్లేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భూలక్ష్మి, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ ప్రభుత్వం ఆటలాడుతోంది

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ ప్రభుత్వం ఆటలాడుతోందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద నీట్ పరీక్షల రద్దు, ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్, భవ్య, రోహిణి సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నీట్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే పేపర్లు లీ కే జి కావడం, చివరికి పరీక్షలను రద్దు చేయడం, వారి భవిష్యత్తుతో ఆటలాడటమేనని మండిపడ్డారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పూర్తిగా విఫలమైందని, దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అనిశ్చితిలోకి నెట్టిందని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ ప్రభుత్వ విధానాలను యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరేందర్ నాయుడు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బి వినయ్, సుదీర్, వికాస్, అబ్బాస్, శ్రీకాంత్, అఖిల్, నరేష్, శివ, లక్ష్మణ్ ,మహేష్, రఫీ, డి శివ, మధు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ ఇంజిన్' అంటే పేపర్ల లీకేజీయేనా?

* **కేంద్రం అసమర్థతకు 'నీట్' కుంభకోణమే నిదర్శనం**
* **కూసుమంచి మండలం జీళ్లచెరువు క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి గర్జన**

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కేంద్రంలోని బీజేపీ సర్కార్ తన అసమర్థతతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి చేయడం కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా? అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

* **కేంద్రానిది కళ్లుండి చూడలేని తనం!**

నీట్ పరీక్షా పత్రాల లీకేజీపై మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరీక్షకు 42 గంటల ముందే పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వల్ల రోడ్డున పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం ఏమీ ఎరుగనట్లు నాటకమాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

* **నాడు దొరల పాలనలోనూ...**

తెలంగాణలో గత పదేళ్ల 'దొరల పాలన'లో జరిగిన అన్యాయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్1 నుంచి గ్రూప్4 వరకు అన్ని పేపర్లూ లీక్ అయ్యాయన్నారు. ఆనాటి ప్రభుత్వ మంత్రుల పీఏలే జిరాక్స్ సెంటర్లలో పేపర్లు అమ్మారని ఆరోపించారు. ఆనాడు ఇంటర్ ఫలితాల తారుమారు వల్ల 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే నియామక సంస్థలను ప్రక్షాళన చేసి, పారదర్శకంగా 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.

* **ప్రజా దర్బార్‌లో అర్జీల వెల్లువ**

జీళ్ళచెరువు క్లస్టర్ పరిధిలోని 13 గ్రామ పంచాయతీల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, భూ సమస్యలపై వచ్చిన వినతులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. న్యాయమైన ప్రతి సమస్యను 100 శాతం పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

జిల్లాలోని రైతుల సమస్యలను చరవాణి ద్వారా మాట్లాడి పరిష్కరించిన జిల్లా కలెక్టర్

ప్రజా స్ఫూర్తి , కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా: రైతులు వరి ధాన్యం ఆరబెట్టి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే తప్పనిసరిగా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లాలోని రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామానికి చెందిన కౌలుదారు సందీప్ తన పొలం వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ చేసిన అభ్యర్థనపై జిల్లా కలెక్టర్ స్పందించి బుధవారం టెలిఫోన్ ద్వారా సదరు సందీప్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ధాన్యాన్ని తేమశాతం, మట్టి గడ్డలు వంటి నిబంధనలు పాటించి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లయితే ధాన్యం కొనుగోలు చేస్తామని అవగాహన కల్పించడంతో సదరు సందీప్ అంగీకరించి కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తానని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు అందించి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

వలిగొండ , ప్రజాస్ఫూర్తి : మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన వడ్డెబోయిన ఎల్లయ్య కుమారుడు బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ నరేష్ శ్వేతల వివాహం సుంకిశాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగింది వివాహ వేడుకలకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మాజీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్ మాజీ సర్పంచ్ గంగారం రమేష్ మాజీ ఉపసర్పంచ్ వడ్లకొండ నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ను సాఫీగా నిర్వహించాలి

* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

జనగామ, ప్రజాస్ఫూర్తి: జిల్లా లో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ను సాఫీగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షా లోమ్ తో కలిసి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గన్ని బ్యాగు ల నిల్వలు, హమాలీల అందు బాటు, గోదాముల సామర్థ్యం, రవాణా ఏర్పాట్లపై మార్క్ఫెడ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అన్ని కొనుగోలు కేంద్రా లకు సరిపడా గన్ని బ్యాగులు చేరేలా చర్యలు తీసుకోవాలని, అవసరాన్ని బట్టి హమాలీల సంఖ్య ను పెంచాలని అధికారుల కు సూచించారు. పంట అధికంగా వచ్చే కేంద్రాలను నిరంతరం తనిఖీ చేస్తూ కొనుగోలు ప్రక్రియ లో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఇబ్బందు లు పడకుండా కేంద్రాల్లో తాగు నీరు, షెడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా రైతులకు అవసర మైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసు కోవాలని తెలిపారు. రవాణా, గోదాముల నిర్వహణ పై అధికారులు అప్రమత్తంగా ఉండి కొనుగోలు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ భాస్కర్, మార్క్ఫెడ్ డీ.ఎం చంద్రశేఖర్, ఆత్మ డీపీడీ విజయశ్రీ, డీసీఓ కోదండ రాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్డీఓ నూరుద్దీన్, ఏఎంవీఐ శ్వేత తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం చింతల్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , వారి అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ కాలనీకి చెందిన గణపతి కుమారుడు అగస్టిన్ నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ని కలిసి ఆర్థిక సహాయం కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారము డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ చేతుల మీదుగా మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు రుద్ర అశోక్ మల్లేష్ గౌడ్. వేణు యాదవ్. బాబు గౌడ్ , దాసు, పాపయ్య గౌడ్, పాపిరెడ్డి, మహేందర్, సాయి, విట్టల్ ముదిరాజ్. బ్రహ్మానందం చారి. లక్ష్మారెడ్డి వీరారెడ్డి సతీష్. తదితరులు పాల్గొన్నారు

మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

* రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఇల్లందు వ్యవసాయ కమిటీ, చల్లసముద్రం, టేకులపల్లి, బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి కొనుగోలు, నిల్వ, లోడింగ్, రవాణా ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు. తొలుత ఇల్లందు వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ నిల్వ ఉంచిన మొక్కజొన్న బ్యాగులు, కొనుగోలు వివరాలు, గోదాముల సామర్థ్యం, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 54 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ కమిటీ ప్రాంగణంలోని గోదాముల్లో సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు గాను స్థానిక కూలీల ద్వారా అదనపు లోడింగ్ పనులు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా, రోజువారీ చెల్లింపులు వెంటనే చేపట్టి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రేపల్లెవాడలోని చల్లసముద్రం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్‌కు రైతులు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడం, గన్ని బ్యాగుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా రవాణా శాఖ అధికారులతో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొమరారం కొనుగోలు కేంద్రంలోని నిల్వలను కూడా కారేపల్లి గోదాములకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కారేపల్లిలో 5 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉన్నందున అక్కడ నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టేకులపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ టేకులపల్లి వ్యవసాయ కమిటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని మొక్కజొన్న నిల్వలు, రవాణా సదుపాయాలు, హమాలీల అందుబాటు, గోదాముల పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా కోదాడ మార్కెట్ యార్డుకు మొక్కజొన్న తరలిస్తున్నట్లు వివరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య మౌలిక సదుపాయాలు

* ఎమ్మెల్యే కుంభం, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భువనగిరి ప్రజాస్ఫూర్తి : నాణ్యమైన బోధన మెరుగైన మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, విద్యార్థుల సంక్షేమం మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో విద్యా వారోత్సవాల్లో భాగంగా నియోజకవర్గ స్థాయి లో మున్సిపల్ చైర్మన్,సర్పంచ్, వార్డు మెంబర్ లకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా శాఖ ద్వారా నిర్వహిస్తూన్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రోజుకొక కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులను పూర్తి చేసుకుని అభివృద్ధి పథంలో ముందుండేలా ప్రజా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద జిల్లాలో పాఠశాలలలోని మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ , అదనపు తరగతి గదులు, తదితర మరమ్మత్తులు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, కిచెన్ షెడ్, సోలార్ ఫెన్సింగ్, తదితర పెండింగ్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనారిటీ హాస్టల్స్ లో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్నేషనల్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మెరుగుపరచడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి పేద విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో కూడా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. విద్యతోఏదైనా సాధ్య అవుతుందనీ. ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించింది ప్రభుత్వ పాఠశాలలకు అనేక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అందులో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతుల పై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందన్నారు. జూన్ 2 నుండి ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులందరికీ ఉదయానే అల్పాహారం, పాలు, జావ వంటివి అందించడం జరుగుతుందని తదనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకత మెరుగుపడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మన జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు వచ్చాయని,గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతుల సదుపాయాలు, మంచి వాతావరణంలో స్కూల్స్ ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అల్పాహారం, రాగి జావా, మధ్యాహ్నం భోజనంలో మంచి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ లో కూడా వచ్చే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయడం తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ లోఒకే ప్రాంగణంలో ఫ్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యా ను అందించడం జరుగుతుందని,ఆధునిక వసతులు, క్రీడా ప్రాంగణాలు , సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వేదికలుగా మారుతున్నాయని అన్నారు.జిల్లా లో భవిత సెంటర్లు ఉన్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్లో నిరంతరం పర్యవేక్షణ కోసం స్పెషల్ ఆఫీసర్ నియమించడం జరిగిందని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు విద్యార్థులతో పాటు భోజనం కూడా రుచి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో జనాభా గణన జరుగుతుందని, జిల్లా ప్రజలందరూ ఎన్యుమరేటర్లకు సహకరించాలని , ఈ డాటా వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి బిఅందుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఎక్కువ మొత్తంలో చేర్పించేందుకు కృషి చేయాలి అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ప్రవేట్ పాఠశాలకు వెళ్లకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగాస్థానిక ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ అధికారులు,సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బాలామణి, సర్పంచులు, కౌన్సిలర్లు సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంటను అమ్ముకోవడానికి నెల రోజులుగా నిరీక్షిస్తున్నా రైతు

* ధాన్యం తగలబెట్టుకోవడానికి సిద్ధపడ్డ రైతు

జనగామ, ప్రజాస్ఫూర్తి : పండించిన పంటను అమ్ముకోవడానికి నెల రోజులుగా నిరీక్షిస్తున్నా కనికరించని అధికారుల తీరుపై ఒక రైతు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన ధాన్యం తగలబెట్టుకోవడానికి సిద్ధపడి పెట్రోల్ డబ్బాతో మార్కెట్ యార్డుకు రావడంతో కొడకండ్ల మండల కేంద్రంలో కలకలం రేగింది.

* నెల రోజులుగా పడిగాపులు

మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై హనుమాన్ వీఓ కొనుగోలు కేంద్రంలో పల్లె కిరణ్ అనే రైతు గత నెల 22వ తేదీన తన వడ్లను తీసుకొచ్చాడు. వడ్లు పోసి నేటికి సుమారు 20 రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు కనీసం కాంటా (తూకం) వేయలేదు. అకాల వర్షాలు, ఎండల ధాటికి ధాన్యం పాడవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశాడు.

టోకెన్ల పేరుతో వివక్ష.. అక్రమాలు?

ధాన్యం కొనుగోలులో తీవ్రమైన వివక్ష జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. "టోకెన్లు ఉన్న మాలాంటి సామాన్య రైతులను పట్టించుకోవడం లేదు. కానీ, లోపాయికారీ ఒప్పందాలతో టోకెన్లు లేని వారికి, తమకు నచ్చిన వారికి మాత్రం నిబంధనలకు విరుద్ధంగా కాంటాలు పెడుతున్నారు" అని కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

తగలబెడతానంటూ హెచ్చరిక

మార్కెట్ కేంద్రంలో జరుగుతున్న అన్యాయాన్ని భరించలేక, నిరాశతో ఉన్న కిరణ్ బుధవారం పెట్రోల్ డబ్బాతో కేంద్రానికి చేరుకున్నాడు. తన కళ్లముందే ధాన్యాన్ని తగలబెడతానని హెచ్చరించాడు. దీంతో అక్కడ ఉన్న తోటి రైతులు, అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

రైతుల డిమాండ్

ఒకవైపు అకాల వర్షాల భయం, మరోవైపు పాలకుల నిర్లక్ష్యం మధ్య తాము నలిగిపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పక్షపాతం లేకుండా వరుస క్రమంలో కాంటాలు వేయాలని, పల్లె కిరణ్ లాంటి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జవహర్‌నగర్‌లో రెచ్చిపోయిన నేపాలీ ముఠా.. నిందితుల కోసం గాలింపు

హైదరాబాద్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ ఠాణా పరిధిలో నేపాలీ దోపిడీ దొంగలు రెచ్చిపోయిన ఘటనపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ మోహన్(68), భార్య డాక్టర్ విజయలక్ష్మి(58)ని బంధించి 75 తులాల బంగారం, 20 కిలోల వెండితో నిందితులు పరారైన విషయం తెలిసిందే. దోపిడీలో 8 మంది సభ్యుల నేపాలీ ముఠా పాల్గొన్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. వృద్ధ దంపతులను ఇంట్లో బంధించిన తర్వాత నిందితులు ఆటో బుక్ చేసుకుని అక్కడి నుంచి వెళ్లి పోయిన సీసీ టీవీ ఫుటేజ్‌ని పోలీసులు సేకరించారు. ఘటన తర్వాత ప్రొఫెసర్ ఇంట్లోని హార్డ్ డిస్క్‌లు, సీసీ కెమెరాలను నిందితులు ధ్వంసం చేసినట్టు పోలీసులు తెలిపారు. మల్కాజిగిరి సీపీ సుమతి ఘటనాస్థలిని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. నిందితులంతా ఇప్పటికే నేపాల్ చేరుకుని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

సాంకేతిక సమస్య.. రెండున్నర గంటలపాటు నిలిచిన చెన్నై ఎక్స్‌ప్రెస్

మిర్యాలగూడ: మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలు సుమారు రెండున్నర గంటలపాటు నిలిచిపోయింది. విద్యుత్ సరఫరా లైన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో రైలు ఆగిపోయింది. సిబ్బంది సాంకేతిక సమస్యను సరిచేశారు. మరమ్మతుల అనంతరం రైలు 9.50 గంటలకు బయలుదేరి వెళ్లింది. ఈ ఘటనతో రైలులోని ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

తెలుగు వర్సిటీలో భక్త రామదాసు కీర్తనలపై కోర్సు

నారాయణగూడ: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సంగీత శాఖ ఆధ్వర్యంలో సంగీతాభిమానులు, భక్తి సంగీతంపై ఆసక్తి ఉన్న ఔత్సాహికుల కోసం ప్రత్యేకంగా 'భక్త రామదాసు కీర్తనలు' పేరుతో ఒక సంవత్సర కాలవ్యవధితో ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభ చిత్రాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లోకభవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందరావు మాట్లాడుతూ.. తెలుగు భక్తి సంగీత సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, భక్త రామదాసు కీర్తనల సాహిత్య, సంగీత వైభవాన్ని యువతరానికి అందించాలనే ఉద్దేశంతో ఈ కోర్సును రూపొందించినట్లు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ.. ఈ కోర్సులో భక్త రామదాసు జీవిత విశేషాలు, కీర్తనల భావవ్యాఖ్యానం, రాగతాళ పరిచయం, గాన శైలి, ప్రదర్శన పద్ధతులు తదితర అంశాలను నిపుణులైన అధ్యాపకుల ద్వారా ఆన్‌లైన్‌లో బోధించనున్నారని సంగీతంలో కనీస పరిజ్ఞానం కలిగి, 10 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కోర్సు ఫీజు రూ.5 వేలుగా నిర్ణయించగా, త్వరలో నిర్వహించనున్న ప్రవేశాల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల్లో నివసించే సంగీతాభిమానులు కూడా ఆన్‌లైన్ ద్వారా ఈ కోర్సులో పాల్గొనే అవకాశం ఉండటంతో మంచి స్పందన లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్సు కోఆర్డినేటర్ డా. శేషులత, అకాడమిక్ డైరెక్టర్ డా. వనజ ఉదయ్‌లు కోర్సు వివరాలను గవర్నర్‌కు వివరించారు.

రోజుకు రూ.2 వేలు... హైదరాబాద్ జైల్లో ఒక రోజు ఖైదీగా గడిపే చాన్స్!

హైదరాబాద్ : చంచల్‌గూడ సెంట్రల్ జైలులో అధికారులు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా సాధారణ పౌరులు కూడా జైలు జీవితాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం కల్పిస్తున్నారు. ఖైదీల జీవనశైలి, వారు ఎదుర్కొనే పరిస్థితులు, స్వేచ్ఛ విలువ గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా 24 గంటల పాటు జైలులో గడపాలనుకునే వారు రూ. 2,000 చెల్లించాల్సి ఉంటుంది. 12 గంటల అనుభవం కోసం రూ. 1,000 ఫీజుగా నిర్ణయించారు. ఇందులో పాల్గొన్న వారికి ప్రత్యేకంగా రూపొందించిన జైలు గదులలో బస కల్పిస్తారు. ఖైదీలకు ఇచ్చే భోజనం అందించి, జైలు నిబంధనలు, ఖైదీల దినచర్యను పాటింపజేస్తారు. మంగళవారం చంచల్‌గూడలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్ఐసీఏ) ప్రాంగణంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. దీంతో పాటే కొత్తగా ఏర్పాటు చేసిన జైల్ మ్యూజియంను కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ మ్యూజియంలో నిజాం కాలం నాటి జైళ్ల నుంచి ఆధునిక సంస్కరణ కేంద్రాల వరకు జరిగిన మార్పులను ప్రదర్శనకు ఉంచారు. పాతకాలపు సంకెళ్లు, జైలు గదులతో పాటు భక్త రామదాసు, దాశరథి కృష్ణమాచార్యులు వంటి ప్రముఖులు జైలు జీవితం గడిపిన వివరాలను పొందుపరిచారు. అంతేగాక నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణంలో ఖైదీల పాత్ర వంటి ఆసక్తికరమైన అంశాలను ఈ మ్యూజియంలో చూడవచ్చు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. "జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా, సంస్కరణ, పరివర్తన కేంద్రాలుగా చూడాలి. నేరస్థులకు శిక్షతో పాటు పునరావాసం, రెండో అవకాశం కల్పించడంపై ఒక ప్రగతిశీల సమాజం దృష్టి సారించాలి" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం రాష్ట్ర సంస్కరణ చర్యలలో ఒక కొత్త అధ్యాయమని, దీనివల్ల జైళ్ల పరిపాలన, ఖైదీల పునరావాసంపై ప్రజలకు మెరుగైన అవగాహన కలుగుతుందని జైళ్ల శాఖ డీజీపీ సౌమ్య మిశ్రా తెలిపారు.

మెటల్ షేర్ల మెరుపు.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

తీవ్ర ఒడుదొడుకుల మధ్య స్వల్ప లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్ మార్కెట్లకు మద్దతు

ఐటీ, బ్యాంకింగ్, ఆటో రంగాల్లో అమ్మకాల ఒత్తిడి

బ్రాడర్ మార్కెట్లలో కూడా సానుకూల ధోరణి

అంతర్జాతీయ పరిణామాలపై ఇన్వెస్టర్ల దృష్టి

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదొడుకుల మధ్య స్వల్ప లాభాలతో ముగిశాయి. మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు లభించగా, ఐటీ, బ్యాంకింగ్, ఆటో కౌంటర్లలో బలహీనత కారణంగా లాభాలు పరిమితమయ్యాయి. రోజంతా తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైన సూచీలు చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి.

ట్రేడింగ్ ముగిసే సమయానికి, 30 షేర్ల సెన్సెక్స్ 49.74 పాయింట్లు పెరిగి 74,608.98 వద్ద స్థిరపడింది. రోజులో ఒకానొక దశలో 74,134.48 కనిష్ట స్థాయికి పడిపోయిన సూచీ, మరో దశలో 75,191.57 గరిష్టాన్ని తాకింది. ఇక నిఫ్టీ 33.05 పాయింట్లు లాభపడి 23,412.60 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 23,262.55 కనిష్ఠాన్ని, 23,582.95 గరిష్ఠాన్ని నమోదు చేసింది. విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి తక్షణ మద్దతు 23,300 వద్ద, ఆ తర్వాత 23,100 వద్ద కొనసాగుతోంది. మరోవైపు, 23,500 స్థాయిని అధిగమించడంలో విఫలం కావడంతో అది తక్షణ నిరోధకంగా మారింది.

నిఫ్టీలో ఏషియన్ పెయింట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా స్టీల్ వంటివి టాప్ గెయినర్లుగా నిలిచి మార్కెట్లకు అండగా నిలిచాయి. బ్రాడర్ మార్కెట్లు కూడా సానుకూలంగానే ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.77 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.31 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు మంచి పనితీరు కనబరచగా, నిఫ్టీ ఐటీ, ఆటో, బ్యాంక్, మీడియా సూచీలు నష్టాలను చవిచూశాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య జరగనున్న సమావేశం నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. వాణిజ్య సంబంధిత సమస్యలపై ఈ భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. అలాగే, పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా ఇరాన్‌పై వాషింగ్టన్ కఠిన వైఖరి కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి. వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై మరింత స్పష్టత కోసం మార్కెట్లు ఇప్పుడు యూఎస్-చైనా శిఖరాగ్ర సమావేశం ఫలితాలను నిశితంగా గమనిస్తాయి.

పెట్రోల్, డీజిల్ ధరలపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు.

ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.

పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

బంగారంపై సుంకం బాంబు.. గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్‌లు పైపైకి

న్యూఢిల్లీ: బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ సుంకాల పెంపుతో దేశీయంగా ఈ లోహాల ధరలు భగ్గుమన్నాయి. బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు అమాంతం పెరగ్గా.. గోల్డ్ ఈటీఎఫ్‌లకూ రెక్కలొచ్చాయి. పుత్తడి ధర ఒక్క రోజులోనే దాదాపు రూ.9వేలు పెరిగింది.

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1.65లక్షలు దాటింది. క్రితం రోజుతో పోలిస్తే (రూ.1.56లక్షలు) దాదాపు రూ.9వేలు వరకు పెరగడం గమనార్హం. ఇక, కేజీ వెండి ధర రూ.2.95లక్షలు దాటింది. అటు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 10 గ్రాముల ధర జూన్ డెలివరీ 6శాతం పెరిగి రూ.1,62,648కి చేరింది. సిల్వర్ ఫ్యూచర్స్‌లో కేజీ ధర జులై డెలివరీ 6 శాతం పెరిగి రూ.2.95 లక్షలు పలుకుతోంది. అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 4707 డాలర్లు పలుకుతుండగా.. వెండి 86 డాలర్లు దాటేసింది. గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్ ధరలూ భారీగా పెరిగాయి. అత్యధికంగా క్వాంటమ్ గోల్డ్ ఫండ్ ధర దాదాపు 15శాతం పెరిగి ఇంట్రాడేలో రూ.143.37ను తాకింది. టాటా గోల్డ్ ఈటీఎఫ్ 12 శాతం, జిరోదా గోల్డ్ ఈటీఎఫ్ 9 శాతం మేర పెరిగాయి. అటు సిల్వర్ ఈటీఎఫ్‌లు కూడా 10శాతం వరకు ఎగబాకాయి.

దేశీయ బంగారం ధరలకు దగ్గరగా ఉంటూ.. చిన్న మొత్తంలోనూ పెట్టుబడి పెట్టేందుకు వీలు కల్పించేవే గోల్డ్ ఈటీఎఫ్‌లు. వీటిలో మదుపు చేయడం అంటే.. బంగారాన్ని ఎలక్ట్రానిక్ విధానంలో కొనడం అన్నమాట. డీమ్యాట్ ఖాతా ఉన్నవారు వీటిని యూనిట్ల రూపంలో కొనుగోలు చేయొచ్చు. కావాలనుకున్నప్పుడు వెంటనే అమ్మొచ్చు. పసిడిలో సులభంగా లావాదేవీలు నిర్వహించేందుకు ఇవి ఒక సులభమైన మార్గంగానూ అనుకోవచ్చు.

మరోవైపు, వరుసగా మూడో రోజు జ్యువెలరీ స్టాక్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి. బంగారం కొనుగోళ్లు ఏడాది పాటు నిలిపివేయాలంటూ ప్రధాని మోదీ పిలుపునివ్వడం, పసిడిపై దిగుమతి సుంకాలు పెంచడం వంటి కారణాలతో ఈ లోహానికి గిరాకీ తగ్గొచ్చని మదుపర్లు అంచనా వేస్తున్నారు. దీంతో జ్యువెలరీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. నేటి ట్రేడింగ్‌లో స్కై గోల్డ్ అండ్ డైమండ్స్ షేరు ధర ఏకంగా 11శాతం పతనమైంది. కల్యాణ్ జ్యువెలర్స్ షేరు 6శాతం, సెంకో గోల్డ్ 4.30శాతం మేర కుంగాయి.

కేకేఆర్‌పై కింగ్ క్లాస్ షో..

విరాట్ కోహ్లి సెంచరీ..

మళ్లీ టేబుల్ టాపర్‌గా ఆర్సీబీ

58 బంతుల్లో విరాట్ కోహ్లి సెంచరీ

ఐపీఎల్ కెరీర్‌లో 9వ శతకం నమోదు

కేకేఆర్‌పై ఆర్సీబీ ఘన విజయం

రాయ్‌పూర్: రాయ్‌పూర్ టీ20లో విరాట్ కోహ్లి క్లాస్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. భారీ స్కోర్ ఛేజింగ్‌లో విరాట్ కోహ్లి కీలక ఇన్నింగ్స్ ఆడి శతకం బాదాడు. 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న కోహ్లి, 58 బంతుల్లోనే సెంచరీ నమోదు చేసి తన క్లాస్ టచ్ ఏంటో కేకేఆర్ బౌలర్లకు రుచి చూయించాడు. ఓపెనర్‌గా దిగి వికెట్ పడకుండా మ్యాచ్‌ని ఫినిష్ చేశాడు. ఈ విజయంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో మళ్లీ టాప్ ప్లేస్‌కి వచ్చేసింది.

ఐపీఎల్ 2026లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రజత్ పటిదార్ బౌలింగ్ ఎంచుకుని కోల్‌కతా నైట్ రైడర్స్‌ను బ్యాటింగ్‌కి ఆహ్వానించాడు. ఆరంభంలో తడబడిన కేకేఆర్.. ఆ తర్వాత అంగ్‌క్రిష్ రఘువంశీ నిలదొక్కుకోవడంతో భారీ స్కోర్ దిశగా సాగింది. ఆఖర్లో రింకూ సింగ్ రాణించడంతో 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది.

కేకేఆర్ అందించిన 193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లి అదిరిపోయే ఆరంభం ఇచ్చాడు. మరో ఓపెనర్ జేకబ్ బెతెల్ కూడా రాణించడంతో తొలి వికెట్‌కు 3.2 ఓవర్లలో 37 పరుగులు చేశారు. బెతెల్ 12 బంతుల్లో 15 పరుగులు చేసి అవుటయ్యాడు. దేవదత్ పడిక్కల్ క్రీజులోకి వచ్చిన తర్వాత స్కోరు బోర్డు పరుగులు పెట్టింది.

విరాట్ కోహ్లి - దేవదత్ పడిక్కల్ కేకేఆర్ బౌలర్లను ఒక ఆట ఆడుకున్నారు. పడిక్కల్ తన ఇన్నింగ్స్‌లో ఒక్క సిక్సర్ కూడా నమోదు చేయలేదు కానీ ఏడు బౌండరీలు బాదాడు. కోహ్లి - పడిక్కల్ కలిసి రెండో వికెట్‌కు 59 బంతుల్లో 92 పరుగులు నమోదు చేశారు. 27 బంతులు ఆడిన పడిక్కల్ ఏడు ఫోర్లతో 39 పరుగులు చేసి అవుటయ్యాడు. కెప్టెన్ రజత్ పటిదార్ 8 బంతుల్లో 11 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. టిమ్ డేవిడ్ కూడా 3 బంతుల్లో రెండు పరుగులు చేసి ఇలా వచ్చి అలా అవుటయ్యాడు.

విరాట్ కోహ్లిని చాలా కాలంగా ఊరిస్తోన్న ఐపీఎల్ సెంచరీ మళ్లీ దక్కింది. 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న కోహ్లి 58 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 2024లో చివరిసారిగా ఐపీఎల్ సెంచరీ చేసిన కోహ్లి.. మళ్లీ ఈ ఏడాది శతకం బాదాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో కోహ్లి తన 9వ సెంచరీ నమోదు చేసుకున్నాడు. కోహ్లి 60 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 105 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో ఆర్సీబీ ఓవర్లలో 193 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది.

కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్‌కు 12 లక్షల ఫైన్

అహ్మదాబాద్: ఐపీఎల్‌లో మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు 82 రన్స్ తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది.అయితే ఆ మ్యాచ్‌లో హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్‌కు జరిమానా పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా అతనికి ఫైన్ విధించారు. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ అతనికి 12 లక్షల జరిమానా విధించింది. వాస్తవానికి ఈ మ్యాచ్ కేవలం 34.5 ఓవర్లలోనే ముగిసింది. అయినా కానీ కమ్మిన్స్‌కు జరిమాన విధించాల్సి వచ్చింది. ఫస్ట్ బౌలింగ్ చేసిన హైదరాబాద్.. చాలా నెమ్మదిగా బౌలింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ జట్టుకు ఇదే తొలి ఉల్లంఘనగా ఐపీఎల్ పేర్కొన్నది. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కమ్మిన్స్ ఫైన్ వేస్తున్నట్లు ఐపీఎల్ తన రిలీజ్‌లో చెప్పింది. 169 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన హైదరాబాద్ జట్టు కేవలం 86 పరుగులకే ఆలౌ టైంది. జీటీ పేస్ బౌలర్లు ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయారు.

39 ఏళ్ల వయసులో ప్రపంచ రికార్డు..

130 ఏళ్ల చరిత్రను తిరగరాసిన పాక్ స్పిన్నర్!

పాకిస్థాన్ స్పిన్నర్ నోమాన్ అలీ ప్రపంచ రికార్డు

టెస్టుల్లో 100 వికెట్లు తీసిన అత్యంత పెద్ద వయస్కుడిగా ఘనత

39 ఏళ్ల 217 రోజుల వయసులో ఈ మైలురాయిని అందుకున్న నోమాన్

1896 నాటి ఇంగ్లండ్ స్పిన్నర్ రికార్డును అధిగమించిన పాక్ స్పిన్నర్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ నోమాన్ అలీ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో 100 వికెట్లు పూర్తి చేసిన అత్యంత పెద్ద వయస్కుడైన క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. బంగ్లాదేశ్‌తో మీర్‌పూర్‌లో మంగళవారం జరిగిన తొలి టెస్టులో ఆయన ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్‌ను ఔట్ చేయడం ద్వారా నోమాన్ అలీ తన 100వ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ మైలురాయిని చేరుకునే సమయానికి ఆయన వయసు 39 సంవత్సరాల 217 రోజులు. దీంతో సుమారు 130 ఏళ్ల నాటి రికార్డు బద్దలైంది. గతంలో ఈ రికార్డు 1896లో ఇంగ్లండ్ స్పిన్నర్ బాబీ పీల్ పేరిట ఉండేది. ఆయన 39 ఏళ్ల 180 రోజుల వయసులో 100 వికెట్ల మార్కును చేరుకున్నాడు.

ఆలస్యంగా 34 ఏళ్ల వయసులో టెస్టుల్లో అరంగేట్రం చేసిన నోమాన్ అలీ, అప్పటి నుంచి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. టెస్ట్

క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో అత్యంత పెద్ద వయస్కుడిగా కూడా ఆయన పేరిట రికార్డు ఉంది.

అయితే, నోమాన్ అలీ వ్యక్తిగతంగా రికార్డు సృష్టించినప్పటికీ ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. బంగ్లాదేశ్ యువ పేసర్ నహీద్ రాణా అద్భుత బౌలింగ్‌తో చెలరేగడంతో పాకిస్థాన్‌పై ఆ జట్టు 104 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించింది.

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్..

బంగ్లా ఆటగాళ్ల పంట పండింది!

పాక్‌పై 104 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ చారిత్రక టెస్ట్ విజయం

కెప్టెన్ నజ్ముల్ షాంటోకు కెరీర్ బెస్ట్ 23వ ర్యాంక్

బ్యాటింగ్‌లో ముష్ఫికర్, మోమినుల్... బౌలింగ్‌లో తైజుల్, నహీద్ రాణా జంప్

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో పాకిస్థాన్‌ను దాటేసిన బంగ్లా

మిర్‌పూర్: మిర్‌పూర్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన తొలి టెస్టులో 104 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన బంగ్లాదేశ్, ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో తమ తొలి గెలుపును నమోదు చేసింది. ఈ అద్భుత విజయంతో బంగ్లాదేశ్ ఆటగాళ్లు తాజాగా విడుదలైన ఐసీసీ పురుషుల టెస్ట్ ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో భారీగా లాభపడ్డారు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఆటగాళ్లు తమ ర్యాంకులను గణనీయంగా మెరుగుపరుచుకున్నారు.

ఈ మ్యాచ్‌లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచిన బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో, బ్యాటింగ్‌లో అదరగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో తన తొమ్మిదో టెస్ట్ సెంచరీ సాధించిన అతను, రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన 87 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఏకంగా 16 స్థానాలు ఎగబాకి, కెరీర్‌లోనే అత్యుత్తమంగా 23వ ర్యాంకుకు చేరుకున్నాడు. మరోవైపు తొలి ఇన్నింగ్స్‌లో 71, రెండో ఇన్నింగ్స్‌లో 22 పరుగులు చేసిన మాజీ కెప్టెన్ ముష్ఫికర్ రహీమ్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 26వ స్థానానికి చేరాడు. అలాగే 91, 56 పరుగులతో రాణించిన మోమినుల్ హక్ 12 స్థానాలు ఎగబాకి 35వ స్థానంలో నిలిచాడు. అటు బౌలింగ్‌లోనూ బంగ్లా ఆటగాళ్లు సత్తా చాటారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ రెండేసి వికెట్లు పడగొట్టిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ తైజుల్ ఇస్లాం, మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 13వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇక, రెండో ఇన్నింగ్స్‌లో 92 పరుగులకే 5 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన ఫాస్ట్ బౌలర్ నహీద్ రాణా, ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 64వ స్థానంలో నిలిచాడు.

ఈ ఓటమిలోనూ పాకిస్థాన్‌కు కొన్ని సానుకూల అంశాలు చోటుచేసుకున్నాయి. అరంగేట్రం చేసిన అబ్దుల్లా ఫజల్ తొలి ఇన్నింగ్స్‌లోనే సెంచరీతో ఆకట్టుకుని 75వ ర్యాంకులో, రెండు ఇన్నింగ్స్‌లలోనూ హాఫ్ సెంచరీలు సాధించిన అజాన్ అవాయిస్ 82వ ర్యాంకులో నిలిచారు. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన సీమ్ బౌలర్ మహమ్మద్ అబ్బాస్, 28వ స్థానంతో తిరిగి ర్యాంకింగ్స్‌లోకి ప్రవేశించాడు. ఈ విజయంతో బంగ్లాదేశ్ ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో పాకిస్థాన్‌ను వెనక్కి నెట్టింది.

MOVIE TIME

రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ

దంగల్‌తో పోల్చకుండా జాగ్రత్తలు



టాకీస్: ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొంది స్తున్నా రు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుం ది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, ది వ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తు న్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమా చారం.

బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజా

టాకీస్: బుట్టబొమ్మ పూజా హెగ్డేకు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ప్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగం గా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయ నున్నారు.

శ్రీను వైట్లతో శర్వానంద్ మూవీ

టాకీస్: టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

కన్నడసీమలో తీవ్ర విషాదం

గుండెపోటుతో నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి

టాకీస్: కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు. దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

కేన్స్ 2026 రెడ్ కార్పెట్‌పై అలియా భట్ మ్యాజిక్..

ఇండియన్ టచ్‌తో మెరిసిన బాలీవుడ్ బ్యూటీ

టాకీస్: ప్రపంచ సినీ, ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక వేడుక కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అందరి మనసులు దోచుకున్నారు. ఫ్రెంచ్ రివియేరాలో ఉదయం కలల ప్రపంచాన్ని తలపించేలా కనిపించిన అలియా, సాయంత్రం రెడ్ కార్పెట్‌పై మరింత గ్లామరస్‌గా మెరిసి అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించారు. లొరియల్ పారిస్ బ్రాండ్ అంబాసిడర్‌గా కేన్స్ రెడ్ కార్పెట్‌పై అడుగుపెట్టిన అలియా, ప్రముఖ డిజైనర్ తమరా రాల్ఫ్ రూపొందించిన ప్రత్యేక గౌన్‌లో కనిపించారు. బ్లష్ పింక్ షేడ్‌లో రూపొందిన ఈ స్ట్రాప్‌లెస్ గౌన్ ఆమెకు అద్భుతమైన ఎలిగెన్స్‌ను తీసుకొచ్చింది.

ఈ గౌన్‌లో కర్వ్ బస్టియర్ నెక్‌లైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే కార్సెట్ స్టైల్ బాడిస్ ఆమె ఫిట్‌నెస్‌ను మరింత హైలైట్ చేసింది. ఇక గౌన్‌కు జతగా చేతుల చుట్టూ వేసుకున్న దుపట్టా తరహా డ్రేప్ మొత్తం లుక్‌కు ఇండియన్ టచ్‌ను తీసుకొచ్చింది.

నా స్టార్‌డమ్ అక్కడ పని చేయలేదు..

ఆ అనుభవం నా అహాన్ని అణిచివేసింది: రజనీకాంత్



టాకీస్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో తనకు ఎదురైన అనుభవాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు అగ్ర కథానాయకుడు సూపర్ స్టార్ రజనీకాంత్. ఇటీవల ఆశ్రమంకి సంబంధించిన 45వ వార్షికోత్సవం మరియు శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తలైవర్, ఆధ్యాత్మికత ముందు తన స్టార్‌డమ్ చాలా చిన్నదని పేర్కొన్నారు. గతంలో కేవలం రెండు రోజులు గడపడానికి ఆశ్రమానికి వచ్చిన తాను, అక్కడి ప్రకృతి ఒడిలో ప్రశాంతతను పొంది ఏకంగా 15 రోజుల పాటు ఉండిపోయానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఒకరోజు గురుదేవ్ సూచన మేరకు ఆశ్రమంలో కలియతిరుగుతున్నప్పుడు వందలాది మంది ఉన్నప్పటికీ తనను కనీసం ఒక్కరు కూడా గుర్తుపట్టకపోవడం తనను ఎంతో ఆశ్చర్యానికి గురిచేసిందని రజనీకాంత్ వివరించారు.

70లోనూ యంగ్ హీరోలకు పోటీ..

చిరంజీవి న్యూ లుక్ వైరల్

టాకీస్: టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి వయసు పెరుగుతున్న కొద్దీ మరింత యంగ్‌గా కనిపిస్తూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. 70 ఏళ్ల వయసులోనూ అదే ఎనర్జీ, అదే గ్లామర్‌తో కుర్ర హీరోలకు గట్టి పోటీ ఇస్తున్నారు చిరు. ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన ఆయన సినిమా భారీ విజయాన్ని అందుకుని బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపింది. దాదాపు రూ.400 కోట్ల వసూళ్లతో మెగాస్టార్ మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకున్నారు. ప్రస్తుతం దర్శకుడు కేఎస్ రవీంద్ర దర్శకత్వంలో చిర నటిస్తుండగా, ఈ సినిమా కోసం చిరంజీవి పూర్తిగా కొత్త మేకోవర్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు దీనికి నిదర్శనంగా మారాయి. లేత తెలుపు రంగు పోలో షర్ట్‌లో చిరంజీవి ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. స్లిమ్ ఫిట్ లుక్, యంగ్ స్టైల్‌తో ఆయన తన వయసులో సగం ఉన్నట్లుగా కనిపిస్తూ అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు "చిరంజీవి వయసు రివర్స్‌లో వెళ్తుందా?" అంటూ కామెంట్లు పెడుతున్నారు. చిరంజీవి ఫిట్‌నెస్ వెనుక ఉన్న క్రమశిక్షణ కూడా ప్రత్యేకమే. ఆయన దృష్టిలో ఫిట్‌నెస్ అంటే కేవలం శారీరక దృఢత్వం మాత్రమే కాదు, మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమని భావిస్తారు. అందుకే ఎప్పుడూ స్ట్రెస్ ఫ్రీగా, ప్రశాంతంగా కనిపిస్తుంటారు. ఆహారపు అలవాట్ల విషయంలో కూడా ఎంతో జాగ్రత్తగా ఉంటారు. ఎక్కువగా వెజిటేరియన్ హై ప్రోటీన్ ఫుడ్, సలాడ్స్, సూప్స్ తీసుకుంటారని సమాచారం. షూటింగ్ ఎక్కడ ఉన్నా ఇంటి నుంచే భోజనం తెప్పించుకోవడం ఆయన అలవాటు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.